
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
శుక్రవారం, 3 మే 2024



| | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| ఖమ్మం | 45.8 | 26.5 |
| భద్రాద్రి | 45.3 | 26.0 |



ఖమ్మంలో జరిగిన సీపీఐ పార్లమెంటరీ నియోజకవర్గస్థాయి సమావేశంలో అభివాదం చేస్తున్న సీపీఐ, కాంగ్రెస్ నేతలు



నారాయణ కూనంనేని తుమ్మల పొంగులేటి

# కాంగ్రెస్, వామపక్షాల సత్తా చూపిద్దాం

- రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం
- కార్పొరేట్ శక్తుల కోసమే మోదీ పాలన
- సీఎం రేవంత్‌ను అరెస్టు చేస్తే పుట్టగతులుండవు
- దేశంలో 'ఇండియా' కూటమికి అధికారం ఖాయం
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ఖమ్మం, మే 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని, ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, వామపక్షాల ఉమ్మడి సత్తా చూపిద్దామని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయం కోరుతూ సీపీఐ లోక్‌సభ నియోజకవర్గ స్థాయి సమావేశం సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జాతీయ కార్యదర్శి నారాయణతో పాటు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మంత్రులు తుమ్మల, పొంగులేటి హాజరై ప్రసంగించారు.

జాతీయ కార్యదర్శి కె.నారాయణ ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని తద్వారా ఇండియా కూటమి అధికారంలోకి రానుందన్నారు. అంబానీ, అదానీలకు దత్తపుత్రుడని, దేశంలో 29మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలన సాగిస్తున్నారని, రూ.14లక్షల కోట్ల పన్ను ఎగవేసిన వారిని మోదీ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. నాకు కుటుంబం లేదు. అవినీతి లేదని చెబుతున్న మోదీ దత్తపుత్రులంతా అవినీతి పరులేనని, అందులో ఆరుగురు మోదీ పేరుతో ఉన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. 400సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని మోదీ అనుకుంటున్నారని, ప్రజాస్వామ్యం ఉండదని, హిట్లర్ పాలనే సాగుతుందన్నారు. దేశంలో ఇండియా కూటమికి అనుకూలం వాతావరణం ఉంది. ఈ కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ వ్యతిరేకులపై చట్టాన్ని ప్రయోగించి ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులను జైలుకు పంపారని, మూడో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చారని, రేవంత్‌రెడ్డిని అరెస్టు చేస్తే మోదీకి పుట్టగతులుండవని నారాయణ మండిపడ్డారు. జగన్ లక్ష కోట్లు దోచుకొని పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నా బీజేపీకి దత్తపుత్రుడు కాబట్టి మోదీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. నామా నాగేశ్వరరావు కేసీఆర్ మాయలో పడ్డారని, కేసీఆర్‌ను జనం నమ్మే పరిస్థితి లేదన్నారు. 'తెలంగాణలో బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది. ఉత్తరాదిన బీజేపీకి సీట్లు తగ్గుతున్నాయి. అనేకహామీలతో మోదీ మోసం చేశారు..అందుకే ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది.' అని నారాయణ స్పష్టం చేశారు.

**ఎర్రజెండాలే నాకు స్ఫూర్తి: మంత్రి తుమ్మల**

తాను ఎర్ర జెండాల స్ఫూర్తితోనే రాజకీయాలు ప్రారంభించానని, ఆ స్ఫూర్తితో పేదవర్గాల అభివృద్ధికి కృషిచేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సమావేశంలో తుమ్మల ప్రసంగిస్తూ వామపక్షాలతో తనది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని, జాతీయ రాజకీయాల దృష్ట్యా కొన్ని సందర్భాల్లో కలిసి ప్రయాణించాం... కొన్ని సందర్భాల్లో వేరుగా ప్రయాణించామని, అయినా ఎప్పుడూ స్నేహం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎర్ర జెండాలు రెపరెపలాడడానికి ఎంతోమంది ప్రాణత్యాగాలున్నాయని, ఆస్తులను కూడా అమ్ముకుని కమ్యూనిస్టు పార్టీలకు సేవలు చేశారని, రజబ్‌అలీ వంటి నాయకుడి సేవలతో పేదల గుండెల్లో ఎర్రజెండా నిలిచిపోయిందన్నారు. వామపక్షాలతో కలిసి ఉన్నా లేకపోయినా అభివృద్ధిని మాత్రం తాను ఏనాడూ ఆపలేదన్నారు. గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కావాలంటే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి, మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌లు భారీ మెజారిటీతో విజయం సాధించాలన్నారు.

**బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు : మంత్రి పొంగులేటి**

బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పరోక్షం కాదు, ప్రత్యక్షమేనని అందుకే నామా గెలిస్తే కేంద్ర మంత్రి అవుతారని కేసీఆర్ ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సీపీఐ సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ బీజేపీతో

మిగతా 7వ పేజీలో...

## నారాయణ పెద్దన్నలాంటి వారు...



ఖమ్మం, మే 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'సీపీఐ నారాయణ గారు నాకు పెద్దన్నల్లాంటి వారు..' అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కితాబిచ్చారు. 'నాకు కష్టం వచ్చిన ఏ సందర్భంలోనైనా పదిమందిని సలహా అడిగితే అందులో నారాయణ గారు కూడా ఉంటారు...' అని తమ మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం కోసం ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ స్థాయి సీపీఐ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతోపాటు తుమ్మల, పొంగులేటి తదితరులు పాల్గొన్నారు. వేదికపైకి తుమ్మల రాగానే సీపీఐ నేత నారాయణ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, అనంతపురం జిల్లాలో సీపీఐ సాగునీటి సాధన ఉద్యమం చేపట్టి పదివేల మందితో హైదరాబాదులో తన ఇంటి ముట్టడికి వచ్చారని తుమ్మల గుర్తు చేసుకున్నారు. 'తమ్ముడు తమ్ముడే ఉద్యమం ఉద్యమమే' అన్నట్టుగా నారాయణ తనపై కూడా ఉద్యమ సత్తా చూపించారని తుమ్మల వెల్లడించగా.. సమావేశంలో ఒక్కసారిగా నవ్వులు విరిశాయి.

## రేవంత్‌ను టచ్ చేస్తే షాకే



- 200కు పైగా కేసులు పెట్టినా భయపడలేదు
- మోదీ, అమిత్‌షా తాతలు కూడా మా ప్రభుత్వాన్ని తాకలేరు
- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంచుకొండలో ఉత్సాహంగా కార్నర్ మీటింగ్



మాట్లాడుతున్న తుమ్మల. పక్కన పొంగులేటి, అభ్యర్థి రఘురాంరెడ్డి

రఘునాథపాలెం, మే 2: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టచ్ చేస్తే షాక్ తగులుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో రేవంత్‌పై 200కు పైగా కేసులు పెట్టినా ఆయన భయపడలేదన్నారు. ఇప్పుడు ఈ ప్రధానమంత్రికి భయపడే ప్రశ్నేలేదన్నారు. మోదీ, అమిత్‌షా తాతలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాకలేరని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయంకోసం గురువారం రాత్రి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ కూడలిలో మాజీ సర్పంచ్ వాంకుడోత్ విజయాదీపక్ అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి తుమ్మల ఉద్వేగంగా ప్రసంగించారు. ఒక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టచ్‌చేసి చూస్తే షాక్ ఎలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. ఖమ్మం నియోజకవర్గంలోనూ పోలీసుల జులుం అణిచివేశామన్నారు. రఘురాంరెడ్డి కుటుంబం తమ ఆస్తులను పేదలకు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. ప్రజల బాగోగులు తెలిసిన రఘురాంరెడ్డికి ఓటేయడం ద్వారా ప్రజలకు మరింతగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు వచ్చి బట్ట కాల్చి కాంగ్రెస్ మీద వేసే ప్రయత్నం చేశారన్నారు. డిసెంబర్ 9 తర్వాత చుక్క వర్షం పడలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రుణమాఫీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లాడుతూ తాను లోకల్ కాదని బీఆర్ఎస్ అభ్యర్థి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఖమ్మంలో తనది నామా నాగేశ్వరరావుది ఒకే ఇంటి గోడ అన్నారు. తాను పక్కా లోకల్ అని, తాను పుట్టింది, పెరిగింది, పెళ్లి చేసుకుంది ఖమ్మంలోనేనన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఎంపీపీ భూక్య గౌరి, మాజీ సర్పంచ్ వాంకుడోత్ విజయాదీపక్, దేవ్‌సింగ్, రామునాయక్, ఎంపీటీసీ సభ్యులు హన్మంతరావు, కిలారి వెంకటరమణ, తమ్మినేని నాగేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, సత్యనారాయణ, అర్వపల్లి శ్రీను, భూక్య భద్రు తదితరులు పాల్గొన్నారు.

**అంబులెన్స్‌కు దారి ఇవ్వండి...**

మంచుకొండ కార్నర్ మీటింగ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తున్న సమయంలో ఇల్లెందు నుంచి ఖమ్మం వెళ్లాల్సిన అంబులెన్స్ వచ్చింది. దీంతో వెంటనే తుమ్మల తన ప్రసంగాన్ని నిలిపేసి అంబులెన్స్‌కు దారి ఇచ్చి సహకరించాలని ప్రజలను కోరారు. అంబులెన్స్ వెళ్లిన తర్వాత తుమ్మల తిరిగి తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## నేటి నుంచి హోం ఓటింగ్

**పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కూడా షురూ**




ఖమ్మం కార్పొరేషన్, మే 2: పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ శుక్రవారం నుంచి 8వ తేదీవరకు చేపడుతున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోస్టల్‌బ్యాలెట్ బృందాలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఓటింగ్‌కు ముందే పూర్తి చేయనున్నామన్నారు. అత్యవసర సర్వీసులు, ఎఫ్‌సీఐ, ఇండియన్ రైల్వే,ఫైర్, విద్యుత్, వైద్య, ఆరోగ్యశాఖ, టీఎస్ఆర్టీసీ, పౌరసరఫరాలు, బీఎస్ఎన్ఎల్, గుర్తింపు పొందిన మీడియావారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామన్నారు.

ఇక 85ఏళ్ల వయస్సు పైబడినవారు, దివ్యాంగులు, ఎవరైతే పోలింగ్ కేంద్రానికి రాలేకపోతున్నారో వారికి హోం ఓటింగ్ అవకాశం కల్పించినట్టు తెలిపారు.హోం ఓటింగ్ విషయమై ఓటరుకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన సమయానికి ఓటరు అందుబాటులో లేకుంటే మళ్లీ సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు హోం ఓటర్ల జాబితా ముందస్తుగా షెడ్యూల్‌తోపాటు ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటుహక్కు ఉండి ఎన్నికల విధుల్లో ఉన్నవారికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇచ్చి వారు విధులు నిర్వర్తించే చోటే ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. పోస్టల్‌బ్యాలెట్ ప్రక్రియలో పత్రాలు పూరించే సమయంలో పోలింగ్‌కేంద్రాల్లో చేపట్టే జాగ్రత్తలన్నీ చేపట్టాలన్నారు. ఏ రోజుకారోజు పోలైన పోస్టల్ బ్యాలెట్లు, పోలుకాని పోస్టల్ బ్యాలెట్లు సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు కె.శ్రీరామ్, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములకు సిరుల పంట

**భద్రాద్రి నవమి హుండీ ఆదాయం రూ.1.31కోట్లు**



హుండీ ఆదాయాన్ని బ్యాంకు అధికారులకు అందజేస్తున్న దేవస్థానం ఈవో

భద్రాచలం, మే 2: భద్రాచలంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి హుండీ ద్వారా రూ.1,31,84,181 ఆదాయం లభించింది. రామాలయ ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో గురువారం హుండీలను తెరిచి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది లెక్కింపు నిర్వహిం చారు. శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా మొత్తం రూ.1,31,84,181 నగదుతో పాటు 25యుఎస్ డాలర్లు, 55దీరమ్స్, రెండు సింగపూర్ డాలర్లు, 10 ఇంగ్లాండ్ పౌండ్లు, 20భాట్, 17రియాల్స్ సమకూరాయి. అలాగే 1.450 కేజీల వెండి, 230 గ్రాముల మిశ్రమ బంగారం లభించాయి. దేవస్థానం ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 నుంచి 23 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ హుండీ ఆదాయం 35 రోజులకు సంబంధించిందని దేవస్థానం ఈవో రమాదేవి తెలిపారు. చివరిసారిగా మార్చి 27న హుండీలను లెక్కించినట్టు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఈఈ వి.రవీంద్రనాథ్, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీరామకృష్ణారావు, పర్యవేక్షకులు నిరంజన్‌కుమార్, లింగాలసాయిబాబా, కత్తి శ్రీనివాస్, వైదిక పరిపాలన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సరిహద్దులు దాటిన అభిమానం

- పక్క రాష్ట్రంలో ప్రచారానికి జిల్లా నుంచి అభిమానులు
- సోషల్ మీడియాలో పోస్టులు
- ఖమ్మం లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం పడుతుందని అభ్యర్థుల ఆందోళన

6



పాత పాల్వంచ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న తాండ్ర వినోద్‌రావు

## నేను స్థానికుడిని.. సమస్యలన్నీ పరిష్కరిస్తా

- బీజేపీ ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు
- పాత పాల్వంచలో కార్నర్ మీటింగ్

పాల్వంచ, మే 2: నేను స్థానికుడిని.. నాకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. ఈ ఎన్నికల్లో నాకు అవకాశం ఇస్తే స్థానిక సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి పాత పాల్వంచలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి గౌరవ ప్రదమైన స్థానం కల్పించింది మోదీ మాత్రమేనన్నారు. దేశ ప్రజలు గర్వించే విధంగా అభివృద్ధిని పల్లెపల్లెకు విస్తరింపజేసింది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. ఈ ఎన్నికల్లో నరేంద్రమోదీ హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ నాయకులు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నామా

## 'కందాళ' ఓటమి ఎంతో బాధించింది

- హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను తరిమి కొట్టండి
- శాసనసభ ఎన్నికల్లో జరిగిన తప్పును సరిదిద్దండి
- బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

నేలకొండపల్లి, మే 2: శాసనసభ ఎన్నికల్లో కందాళ ఉపేందర్ రెడ్డి ఓటమి నన్నెంతో బాధించిందని, శాసనసభ ఎన్నికల్లో జరిగిన తప్పును సరిదిద్దుకుని పార్లమెంటుకు బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నామా నాగేశ్వరరావు ఓటర్లను కోరారు. గురువారం రాత్రి నేలకొండపల్లి పీఏ స్సార్ సెంటర్లో నిర్వహించిన రోడ్‌షోలో నామా మాట్లాడారు. బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన రోడ్‌షోలో నామా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అలివికాని హామీ లిచ్చి, అమలు చేయని కాంగ్రెస్ ఓట్లకోసం వస్తే తరిమి...తరిమి కొట్టాలని నామా ఓటర్లకు పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో సాగునీరు లేక ఒక్క ఎకరం కూడా ఎండలేదని, అటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వేల ఎకరాలు, ముఖ్యంగా పాలేరు పాతకాల్వ కిందనే ఎండిపోయిన విషయాన్ని ప్రజలు ముఖ్యంగా రైతులు గుర్తుంచుకోవాలన్నారు. తాను లోకలని, పక్కా లోకలని తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. తాను రైతుబిడ్డనని, రైతుల కష్టాలు తనకు తెలుసన్నారు. నష్టాల్లో ఉన్న పంచదార కర్మాగారాన్ని కొనుగోలు చేసి కోట్ల నష్టం వస్తున్నా కేవలం రైతుల ప్రయోజనాల కోసమే ఫ్యాక్టరీని నడుపుతున్నానన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో తనకు పాలేరు ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారని, ఈసారీ అంతకంటే ఎక్కువ మెజారిటీ ఇచ్చి పార్లమెంటుకు పంపాలని నామా కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాళ, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు, జడ్పీ ఉపాధ్యక్షురాలు ఎం.ధనలక్ష్మి, ఉన్నం బ్రహ్మయ్య, ఎస్.సతీష్, జి.రవి, యండి.వాజీద్, కె.నాగేశ్వరరావు, వి.శ్రీను, వెంకటేశ్వర్లు, హుస్సేన్ పాల్గొన్నారు.

## రేపు కొత్తగూడేనికి సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రకాశం స్టేడియంలో బహిరంగసభ
- ఏర్పాట్లు పరిశీలించిన పొంగులేటి



కొత్తగూడెం, మే 2 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థులు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్ విజయాన్ని కాంక్షిస్తూ 4న కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే బహిరంగసభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రకాశంస్టేడియం గ్రౌండ్‌లో శనివారం ఉదయం 11గంటలకు బహిరంగసభ నిర్వహించనున్నారు. ఈ సభకు ఉమ్మడి జిల్లా నుంచి ప్రజలను భారీగా తరలించేందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రకాశంస్టేడియంలో నిర్వహించే బహిరంగసభ ఏర్పాట్లను గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. సీఎం సభను విజయవంతం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, కొత్తగూడెం ఎన్నికల సమన్వయకర్త తుళ్లూరి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు ఆళ్ల మురళీ, చీకటి కార్తీక్, కనకరాజు తదితరులు ఉన్నారు.

## 'నీట్'కు 3,260 మంది విద్యార్థులు..

- ఖమ్మంలో 5 పరీక్షా కేంద్రాలు..
- 5న పరీక్ష

ఖమ్మం ఖానాపురం హవేలి, మే 2: దేశవ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల్లో ప్రవేశాలకుగాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ఈ నెల 5న జరగనున్నట్టు జిల్లా కో ఆర్డినేటర్ ఆర్.పార్వతీరెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు ఖమ్మంలో ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, ఎస్ఈ ఎస్‌వీవీ సెంట్రల్ పబ్లిక్ స్కూల్, ఎస్‌వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్, మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్‌సైన్స్ కళాశాల, బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ పరీక్షా కేంద్రాలలో మొత్తం 3,260మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటలలోపు విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతిస్తారని, 1:30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేస్తారని తెలిపారు.

పరీక్షా కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆభరణాలు అనుమతించరని తెలిపారు. ట్రాన్స్‌పారెంట్ వాటర్ బాటిల్, అడ్మిన్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో తప్పనిసరిగా తెచ్చుకోవాలని తెలిపారు. బూట్లు ధరించి పరీక్షకు హాజరుకారాదని, స్లిప్పర్లు మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. హాల్‌టికెట్‌లో ఇచ్చిన పత్రి సూచనను తప్పక పాటించాలని తెలిపారు.

# సరిహద్దులు దాటిన అభిమానం

- పక్క రాష్ట్రంలో ప్రచారానికి జిల్లా నుంచి అభిమానులు
- పోటాపోటీగా సోషల్ మీడియాలో పోస్టులు
- ఖమ్మం లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం పడుతుందని అభ్యర్థుల ఆందోళన

సత్తుపల్లి, మే 2: అభిమానం సరిహద్దులు దాటుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభిమాన రాజకీయ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసేందుకు తెలంగాణాలో ముఖ్యంగా ఆంధ్రాను ఆనుకొని ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సరిహద్దు నియోజకవర్గాల అభిమానులు తరలి వెళుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తమ అభిమాన రాజకీయ నాయకుడి ఆధ్వర్యంలోని రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ తెలంగాణాలోని సరిహద్దు నియోకవర్గాల అభిమానులు ఎన్నికల ప్రచారానికి వెళుతున్నారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆంధ్రాను అనుకొని ఉన్న సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని అభిమానులు ప్రచారానికి తరలి వెళుతున్నారు.

### టీడీపీ, వైసీపీ అభ్యర్థుల కోసం..

సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో ప్రధానంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ రెండు నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందిన విషయం విదితమే. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్, సత్తుపల్లిలో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. అప్పటి ఎన్నికల్లో వైసీపీ నుంచి పార్లమెంట్ సభ్యుడిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపొందారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో ఉన్న ఈ రెండు నియోజకవర్గాలపై ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ పార్టీల ప్రభావం తీవ్రంగా ఉంది. కాలక్రమంలో 2015 నుంచి 2018 మధ్య ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని టీడీపీ, వైసీపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణాలో వైసీపీ, టీడీపీ కనుమరుగు కావటంతో ఆయా పార్టీల అభిమానులు మాత్రం ఓటింగ్ సమయంలో స్వతంత్ర్యంగా నిర్ణయం తీసుకునే పరిస్థితి కొనసాగిస్తున్నారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిణామాల ప్రభావం సరిహద్దు నియోజకవర్గాలపై తీవ్రంగా ఉంది. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు అరెస్టు ప్రభావం ఖమ్మం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది. ఈ క్రమంలో అక్కడి రాజకీయ పరిణామాలు ఇక్కడ తీవ్ర ప్రభావం చూపుతాయనేది సుస్పష్టం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం సాధించాలని కోరుకుంటూ పలువురు ఈ ప్రాంతం నుంచి టీడీపీ సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో కోరుకుంటున్నారు. ఈ మేరకు సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ అభిమానులు పక్కనే ఉన్న నియోజకవర్గాలకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. తమకు సరిహద్దుల్లోని నియోజకవర్గాలు అయిన చింతలపూడి, తిరువూరు, నూజివీడులతో పాటు దెందులూరు నియోజకవర్గాలకు వెళ్లి మరీ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ అభిమానులు కూడా ఆంధ్రప్రదేశ్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాలకు వెళ్తున్నారు. దశాబ్దాల కాలంగా పెద్ద సంఖ్యలో ఆంధ్రా-తెలంగాణాల్లోని కుటుంబాల మధ్య బంధుత్వాలు కూడా కలిగి ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఇక్కడి వారు ఆంధ్రాలోని తమ బంధువులను ప్రభావితం చేసే ప్రయత్నం కూడా చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

### సోషల్ వార్..

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబుకు, వైసీపీ అభిమానుల మధ్య ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయా పార్టీల అభిమానుల మధ్య సామాజిక మాధ్యమాల్లో ఒక రకంగా యుద్ధమే నడుస్తోంది. ఎవరి అభిమాన నాయకుడికి వారు మద్దుగా పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని పోస్టులకు పోటీగా ఎదుటి పార్టీ అభిమానులు గట్టిగానే స్పందిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయా పార్టీలకు మద్దతుగా సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేకంగా గ్రూపులు ఏర్పాటు చేసి మరీ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

### ఖమ్మం ఎన్నికలపై ప్రభావం..

ఆంధ్రాలో పోటీలో ఉన్న రాజకీయ పార్టీలపై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సరిహద్దు నియోజకవర్గాల్లోని సానుభూతి పరుల అభిమానం ఎటు దారి తీస్తుందోనని ఖమ్మం లోక్‌సభ ఎన్నికల్లో పోటీలో ఉన్న పలు పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. గతంలో టీడీపీ, వైసీపీలలో కొనసాగిన కొందరు ప్రముఖులు కూడా ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయలపై పోటీపోటీగా స్పందిస్తుండటంతో ఇక్కడ ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఇబ్బంది పడుతున్నారని సమాచారం. గతంలో వైసీపీలో ఉన్న సత్తుపల్లి, అశ్వారావుపేట నియోకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు ప్రస్తుతం పక్క రాష్ట్రంలో ఆ పార్టీలకి బహిరంగంగా మద్దతు ఇస్తుండటంతో ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న నాయకులకు ఇబ్బందిగా మారింది. దీనికి కారణం సదరు నాయకులు వైసీపీ, టీడీపీల్లో ఉన్నప్పుడు వారికి అనుచరులుగా ఉన్నవారే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పార్టీలకు బహిరంగంగా మద్దతు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితులపై ఈ ప్రాంతంలో పోస్టులు పెట్టవద్దంటూ ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న ఒక రాజకీయ నాయకుడు కాంగ్రెస్‌లోని కేడర్‌కు సూచిస్తున్నట్లు సమాచారం. మొత్తంగా సరిహద్దులు దాటుతున్న అభిమానం ఖమ్మం లోక్‌సభ ఎన్నికలపై ఏ మేరకు ప్రభావం చూపుతుందోనని చర్చనీయాంశంగా మారింది.

## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల డిప్యూటీ కమిషనర్ నితేష్‌వ్యాస్


వీసీలో మాట్లాడుతున్న వ్యాస్

కొత్తగూడెం, మే 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులను ప్రతీ ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుంచి వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో హజరు కాగా కొత్తగూడెంలోని కలెక్టరేట్ కార్యాలయ ఐడీఓసీ కార్యాలయం నుంచి కలెక్టర్ ప్రియాంక , ఎస్పీ రోహిత్, వ్యయ పరిశీలకుడు రాంకుమార్ గోపాల్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని అందరినీ సమానంగా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 71శాతం ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాకు కొత్తగా కేటాయించిన 1700 బ్యాలెట్ యూనిట్లను రెండు రోజుల్లో రాండమైజేషన్ పూర్తి చేసి అన్ని నియోజకవర్గాలకు కేటాయిస్తామన్నారు. ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీడియో సమావేశంలో ఎఆర్‌వోలు ప్రతిక్‌జైన్, వేణుగోపాల్, మధు, దామోదర్‌రావు, కాశయ్య, ఎలక్షన్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, డీసీవో ఖుర్షిత్ పాల్గొన్నారు.

## మైక్రో, జనరల్ అబ్జర్వర్లు ఎంతో కీలకం

- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సంజయ్ జీ కోల్టే

ఖమ్మంకార్పొరేషన్, మే2: ఎన్నికల ప్రక్రియలో మైక్రో, జనరల్ అబ్జర్వర్లు ఎంతో కీలకమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్. సంజయ్ జి కోల్టే అన్నారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన రెండోవిడత శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఒకే లొకేషన్‌లో ఒకటికన్నా ఎక్కువ పోలింగ్‌కేంద్రాలు ఉన్న చోట మైక్రో అబ్జర్వర్ల నియామకం చేశామన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు ఈనెల 12న మైక్రో అబ్జర్వర్లు వారివారి నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఉదయం 8గంటలకు రిపోర్టు చేయాలని, అక్కడినుంచి పోలింగ్ సిబ్బందితో పాటు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాలన్నారు. పోలింగ్ తరువాత శ్రీచైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రంలో నివేదికలు అందజేయాలన్నారు. జనరల్ అబ్జర్వర్ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రానికి చేరుకోగానే మౌలిక సదుపాయాల కల్పనను పరిశీలించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్‌పోల్ నిర్వహించాలని, నివేదికను ఫారంనెంబర్ -28లో పొందుపర్చాలన్నారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలపట్ల సంజయ్ జి కోల్టే అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారిణి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఎల్‌డీఎం శ్రీనివాసరెడ్డి, జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు కే.శ్రీరామ్, మదన్‌గోపాల్, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సంజయ్ జి కోల్టే

## బీఆర్ఎస్ చరిత్ర సృష్టించబోతున్నది

- రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలుస్తున్నాం
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

ఖమ్మంకార్పొరేషన్, మే 2: రాష్ట్రంలో ఖమ్మంతో సహా పలు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ టూటౌన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో కలిసి నామా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలమని, వారి సహకారంతోనే ఘనవిజయం సాధిస్తామన్నారు. అధికార కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన సభలకు వచ్చిన స్పందనే ఇందుకు తార్కాణమన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం ఉందని, బూత్‌స్థాయి నుంచి కార్యకర్తలు ఈ 10రోజులు కష్టపడితే ఎంపీగా తన విజయం ఖాయమన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఎంపీగా నామాను గెలిపిస్తే ఆయన ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, వేరే అభ్యర్థులను గెలిపిస్తే వారు ఎక్కడుంటారో కూడా తెలియన్నారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించి కావాలనే కేసీఆర్ 48గంటలు మాట్లాడకుండా నిర్బంధం విధించారని ఆరోపించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు బుర్రి వెంకట్‌కుమార్, పగడాల శ్రీవిద్య, దోరేపల్లి శ్వేత, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, మోతారపు సుధాకర్, పొన్నం వేంకటేశ్వర్లు, పార్థసారధి, వినయ్, తాజుద్దీన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నామా

## ప్రజా సేవే నా లక్ష్యం

- ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి


మాట్లాడుతున్న రఘురాంరెడ్డి

ఖమ్మం రూరల్, మే 2: ప్రజా సేవ కోసమే ఎంపీగా పోటి చేస్తున్నానని ప్రజా సేవే తన లక్ష్యం అని ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి తెలిపారు. మండల పరిదిలోని పోలేపల్లి పరిదిలో గురువారం ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి సురేందర్ రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ ప్రజా ప్రతినిదిగా ఉన్నారని తెలిపారు. పూర్తిగా అందుబాటలో ఉండి జిల్లా మంత్రులు, రాజ్యసభ సభ్యూలితో కలిసి సుపరిపాలన అందిస్తానన్నారు.ఈత మిత్రులు రఘురాంరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేయాలి

- సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు
- మాస్‌లైన్ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

ఖమ్మం సంక్షేమవిభాగం, మే 2: దేశంలో జరుగుతున్న 18వ లోక్‌సభ ఎన్నికలు చాలా క్లిష్టమైనవని, లౌకిక శక్తులు తమ శక్తి మేరకు పనిచేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు పనిచేయాలని, అందుకోసం బీజేపీతో పాటుగా వాటికి మిత్రులుగా ఉన్న పార్టీల అభ్యర్థులను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాల యంలో నిర్వహించిన ఖమ్మం పార్లమెంట్‌స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పోటు రంగారా వు మాట్లాడారు. ఎన్నికల్లో కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టి మెజార్టీ హిందు ఓటర్ల ను ఆకట్టుకునేలా బీజేపీ రాజకీయ ఎత్తుగడలు వేస్తోందన్నారు. అందుకే మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు బీజేపీ, దాని మిత్రులను ఓడించటానికి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పనిచేస్తాందన్నా రు. ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కార్యాలయానికి వచ్చి తనకు మద్దతు ఇవ్వాలని, ఓట్లు వేసి గెలిపించాలని నాయకులను కోరారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన కమ్యూనిస్టులకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనను బయట వ్యక్తిగా చూడాల్సిన పనిలేదని నాది చేగోమ్మ, మా అత్తగారిది పిండిప్రోలు నేను మీవాడినే అని మాస్‌లైన్ నాయకులతో కలిసి కరచలనం చేస్తూ మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాయల చంద్రశేఖర్, గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, నాయిని రాజు, ఆర్ శివలింగం, సీవై పుల్లయ్య, జీ రామయ్య, శిరోమణి, ఝాన్సీ మంగతాయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు ఎండీ జావీద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

## రఘురాంరెడ్డిని పార్లమెంట్‌కు పంపుదాం

- పొంగులేటి సతీమణి మాధురిరెడ్డి
- ఎమ్మెల్యే జారేతో కలిసి అశ్వారావుపేట, ములకలపల్లిలో ప్రచారం

అశ్వారావుపేట/ములకలపల్లి, మే 2: లోక్‌సభకు ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న రఘురాంరెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపుదామని మంత్రి పొంగులేటి సతీమణి మాధురిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు పిలుపునిచ్చారు. గురువారం ఆమె ఎమ్మెల్యేతో కలసి తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, ఆసుపాక, వినాయకపురం పంచాయతీలలో రోడ్‌షోలు, సభలు నిర్వహించి ఓట్లును అభ్యర్థించారు. ఆయా గ్రామాలలో ప్రజలతో మమేకమై ముచ్చటించారు. గిరిజన గ్రామాలలో గిరిజన భాషలోనే ఓట్లును అభ్యర్థించారు. ప్రచారం కోసం వచ్చిన మాధురిరెడ్డికి ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటివి అమలు అవుతున్నాయని, ఎన్నికల అనంతరం మిగతా హామీలన్ని అమలు అవుతాయని ప్రకటించారు. త్వరలో రైతు రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఆయా కార్యక్రమాలలో సుంకవల్లి వీరభ ద్రరావు, జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, తుమ్మ రాంబాబు, ఎంపీటీసీలు తిరుమల, భారతి, ఆయా గ్రామాల స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ములకలపల్లి: రామ సహాయం రఘురాంరెడ్డి విజయం కోసం సమష్టి కృషి చేయాలని మంత్రి పొంగులేటి సతీమణి మాధురి రెడ్డి తెలిపారు. ములకలపల్లి, జగన్నాదపురం, పూసుగూడెం గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించి అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చిన 150 రోజుల్లోనే కరెంట్, ఆరోగ్యబీమా, ఉచిత బస్సు, రూ.500 లకే గ్యాసిలెండర్ వంటి పథకాలను అమలుచేసిందని త్వరలో రైతు రుణమాఫీ కూడా చేస్తామన్నారు. మరలా కాంగ్రెస్‌కు ఓటు వేసి రామసహాయం రఘురామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించవల్సిందిగా ఆమె కోరారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ, పేద ప్రజల పక్షాన నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఎప్పుడు పాటు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, పేటేటి నర్సింహారావు, బత్తుల అంజీ, శనగపాటి రవి, జవహర్, నర్సింహారావు, బాలప్పారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తిరుమలకుంటలో మహిళలతో ముచ్చటిస్తున్న పొంగులేటి సతీమణి మాధురిరెడ్డి

## లోక్‌సభ ఎన్నికల్లో ఆశీర్వదించండి

మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్


ఐటీసీ గేటు వద్ద ప్రచారంలో పాల్గొన్న సీతారాంనాయక్

బూర్గంపాడు, మే 2: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని మహబూబాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ కోరారు. బుధవారం బూర్గంపాడు మండల పరిదిలోని సారపాక, నాగినేనిప్రోలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఐటీసీ గేటు ఎదుట కార్మికులను ఓటు అభ్యర్థించారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే పాయం
- టీడీపీ, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో సమావేశం
- పాల్గొన్న బలరాం

మణుగూరు, మే 2: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలో టీడీపీ, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ రావాలన్నారు. కేంద్రలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేసి పినపాక నియోజకవర్గ అభివృద్ధికి బలరాం నాయక్ ఎంతో కృషి చేశారన్నారు. పినపాక నియోజకవర్గ సమస్యలపై పూర్తి స్థాయి అవగాహన ఉన్న వ్యక్తి, అభివృద్ధి ఎలా చేయాలనే అనుభమున్న వ్యక్తి పోరిక బలరాంనాయక్ అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి బలరాం నాయక్‌ను గెలిపించి పార్లమెంట్ పంపాలని, మంత్రిగా అనుభమున్న ఆయనకు మరలా మంత్రి పదవి రావడం కాయమని పేర్కొన్నారు. మాజీ మంత్రి, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నియోజకవర్గంలోని ప్రతీ సమస్యపై తనకు అవగాహన ఉందన్నారు. పులుసుబొంత, వట్టివాగు ప్రాజెక్టలను పూర్తి చేస్తానని, మణుగూరులోని రేగులగండి చెరువు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నాడు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి నది తీరంపై లిఫ్ట్ ఇరిగేషన్‌ల నిర్మాణానికి కృషి చేసి నిర్మించింది తానేనని పేర్కొన్నారు. జరగబోయే ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మిత్రపక్ష నాయకులు, కార్యకర్తలను, కాంగ్రెస్ శ్రేణులను ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగం మోహన్ రావు, వాసిరెడ్డి చలపతిరావు, పీ రాజు, ఐఎన్‌టీయుసీ ఉపాధ్యక్షుడు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం, పక్కన బలరాం

## కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- దమ్మపేట నాయకులతో మంత్రి తుమ్మల

దమ్మపేట, మే 2: ఖమ్మం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి దమ్మపేట మండలంలో భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలని వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. గండుగులపల్లిలో ఆయన నివాసంలో తుమ్మలను దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసారు. తుమ్మల మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే పార్టీనాయకులతో సమన్వయం చేసుకుంటూ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు వచ్చిన మెజారిటీ కంటే రెట్టింపు మెజార్టీ సాదించే విధంగా ఎమ్మెల్యే జారే ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలుచేసిందన్నారు. ఎన్నికల అనంతరం రుణమాఫీ కూడ చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారం రావాలంటే కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించి ఖమ్మం జిల్లా సత్తా చాటాలన్నారు. పార్టీ విజయం కోసం పని చేసిన నాయకులందరికి గుర్తింపు వుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పదవులు దక్కుతాయన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని తీసుకువచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తున్నాని గోదావరి జలాలు వస్తే భూగర్భజలాలు పెరుగుతున్నాయన ప్రస్తుతం దమ్మపేట మండలంలో భూగర్భ జలాలు అడుగంటాయని ఆందోళ వ్యక్తం చేసారు. తుమ్మలను కలిసిన వారిలో దొడ్డా ప్రసాదు, సొసైటి చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కొయ్యల అచ్యుతరావు, కేవి సత్యనారాయణ, ఎల్లిన మురళి,కాసాని నాగప్రసాదు, ఎర్రా వసంతరావు తదితరులున్నారు.


నాయకులతో మాట్లాడుతున్న తుమ్మల

### తుమ్మలను కలిసిన పెనుబల్లి నాయకులు

లక్కినేని జోగారావు తనయుడు పెనుబల్లి ఎంపీపీ భర్త లక్కినేని వినీల్ మంత్రి తుమ్మల నాగేశ్వరావును అనుచరులతో కలసి వచ్చి మర్యాద పూర్వకంగా కలిసారు. కొద్దసేపు ఏకాంతంగా రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం.

## కేడీని ఇంటికి పంపించాం.. ఇక మోదీని పంపిస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కారేపల్లి, తిరుమలాయాపాలెంలో ఎన్నికల ప్రచారం
- నేను పక్కా లోకల్: కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

కారేపల్లి/ తిరుమలాయపాలెం, మే 2: అసెంబ్లీ ఎన్నికల్లో కేడీ కేసీఆర్‌ను ఇంటికి పంపించాం ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలతో మోదీని కూడా ఇంటికి పంపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనువాస్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ అభ్యర్థి రామాసహాయం రాఘురాంరెడ్డి విజయన్ని కాంకిస్తూ కారేపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కార్నర్ సభ వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ అధ్యక్షతన జరిగిన సబలో మంత్రి మాట్లాడుతూ రాష్టాన్ని అప్పులపాలుచేసిన కేసీఆర్,దేశాన్ని దివాలతీయిస్తున్న మోదీల మధ్య చికటి ఒప్పందం జరుగుతందన్నారు. పార్లమెంట్ ఎన్నికలల్లో బీఆర్ఎస్, బిజేపి కలిసి కాంగ్రెస్‌పార్టీపై అసత్యప్రచారాలు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండ నేరవేరుస్తామన్నారు.

### నేను లోకల్.. నామా నాన్‌లోకల్: రఘురాంరెడ్డి

కాంగ్రెస్ పార్టీనుంచి పోటీచేస్తున్న నేను పక్కాలోకల్ అని బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్ అని రామసహాయం రాఘురాం రెడ్డి అన్నారు. కారేపల్లిలో జరిగిన సభలో ఆయన మాట్లాడాతూ తమ తండ్రిగారైన సురేందర్‌రెడ్డిది కూసుమంచి మండలం చేగొమ్మ అని, తాను కూడ ఇక్కడే పుట్టానన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు లోకల్, నాన్‌లోకల్ అంశం ప్రస్తావిస్తున్నారని, నామా నాగేశ్వరరావు నాన్‌లోకల్ అని రాఘురాంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గం ఎన్నికల కో ఆర్డినేటర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర మహిళనాయకురాలు పగడాల మంజుల, సీపీఎం నాయకులు వీరభద్రం, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, దుగ్గినేని శ్రీనివాస్‌రావు, మల్లెల నాగేశ్వరరావు, బానోత్ రాంమూర్తి,మేదరి టోని పాల్గొన్నారు.

### బీఆర్ఎస్, బీజేపీ తోడుదొంగలే

తిరుమలాయపాలెం: బీఆర్ఎస్, బీజేపీలు తోడు దొంగలని ఇరుపార్టీలు కుమ్మక్కు రాజకీయాలకుపాల్పడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని దమ్మాయిగూడెంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వం భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఆపార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కేసీర్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ప్రజలను దగా చేస్తున్నాయన్నారుర. రాష్ట్రంలో ఒక్కసీటు గెలవని కేసీఆర్ ఖమ్మంలో నామాను గెలిపిస్తే కేంద్రంలో చక్రంతిప్పి నామాను కేంద్రమంత్రిని చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ చేసిన ప్రకటనతో బీజేపీతో ఉన్న సంబంధం బయటపడిందన్నారు. అలాగే కేసీఆర్ ప్రజల గురించి పట్టించుకోకుండా నేడు బస్సుయాత్ర పేరుతో ప్రజలను మోసగించేందుకుప్రయత్నిస్తన్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు ఆగస్టు 15లో రెండు లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. ఎన్నికల అనంతరం అర్హులైన వారికి ఇళ్లు, రేషన్‌కార్డు, పక్కాగృహాలు మంజూరుచేస్తామన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లాడుతూ తనను ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తానన్నారు. కార్యక్రమంలో గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని స్వర్ణకుమారి, రామసహయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, జడ్పీటీసీ బెల్లం శ్రీను, ఎంపీపీ బోడ మంగిలాల్, శ్యాంసుందర్‌రెడ్డి, వేముల ఉపేందర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.


తిరుమలాయపాలెంలో మాట్లాడుతున్న పొంగులేటి


పొంగులేటిని, రఘురాంరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

# చెమటోడ్చుతున్న మంత్రులు

**'ఖమ్మం'లో పొంగులేటి, 'మహబూబాబాద్'లో తుమ్మల విస్తృత ప్రచారం**

ఖమ్మం, మే 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థులుగా ఖమ్మం నుండి రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ నుండి కేంద్ర మాజీమంత్రి పోరిక బలరాంనాయక్‌లు బరిలో ఉండగా, వీరి గెలుపు బాధ్యతలు మంత్రులపైనే ప్రధానంగా ఉంది. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండగా, ఖమ్మం లోక్‌సభకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.



ఇటీవల మహబూబాబాద్ నియోజకర్గంలో కాంగ్రెస్ జనజాతర సభలో పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఇద్దరు మంత్రులు తుమ్మల, పొంగులేటి అదే వేదికపై ఉండడంతో.. మహబాద్‌లో ఎక్కువ మెజారిటీ వస్తుందా, ఖమ్మంలో ఎక్కువ వస్తుందా చూద్దామని ఇద్దరు మంత్రులు మధ్య పోటీ అన్నట్టుగా ప్రకటించారు. జిల్లాకు చెందిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో ప్రచారంలో ఉన్నందున మహబాద్‌కు తుమ్మలను, ఖమ్మంకు పొంగులేటిని ఇన్‌చార్జిగా నియమించారు. అయితే ఇద్దరు మంత్రులు తమ నియోజకవర్గం అని కాకుండా రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోను పాలు పంచుకుంటున్నారు. తుమ్మల ప్రతిరోజు ఖమ్మంలో రఘురాంరెడ్డి గెలుపు కోసం ఏదో ఒకసభలో సమావేశంలో పాల్గొంటూ ప్రచారంలో ఉంటున్నారు.

అలాగే జిల్లాలో కేంద్రమాజీమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాగమయి, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్‌నాయక్ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని కాగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారంలో పాల్గొంటున్నారు. లోక్‌సభ ఎన్నికలను ఇద్దరు మంత్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో పాల్గొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన భారీ మెజారిటీలు లోక్‌సభ ఎన్నికల్లో తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రచారంలో పాల్గొంటున్నారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా, ఉదయం, సాయంత్రం సభలు, సమావేశాలు,పార్టీలో చేరికల కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆయా సామాజిక వర్గాలు వామపక్షాలు, నాయకుల కార్యకర్తల సమావేశాల్లోను పాలుపంచుకుంటూ లోక్‌సభ ఎన్నికల రంగలో బిజీబిజీగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కార్యక్రమాల్లో మునిగి తేలుతున్నారు.



## కాంగ్రెస్, వామపక్షాల సత్తా చూపిద్దాం

(5వ పేజీ తరువాయి)

పొత్తు ఉంటేనే బీఆర్‌ఎస్‌కు మంత్రి పదవులు వస్తాయని, అంటే పొత్తు ఉన్నట్టుగా కేసీఆర్ చెబుతున్నట్టు స్పష్టమవుతుందన్నారు. మార్పు కోసం శాసనసభ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలిసి పనిచేసి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడం జరిగిందని, కేంద్రంలో కూడా ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పనిచేయడం ఎన్నికల్లో ఉమ్మడిగా ముందుకు పోవడం హర్షణీయమన్నారు. దేశ భవితవ్యం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని, రాముడిని కూడా రాజీకయాల్లో తెచ్చి బీజేపీ వాడుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. కేసీఆర్ 2019లో సారు కారు 16అంటూ ప్రచారానికి వస్తే తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారని, ఇప్పుడు మరోసారి కేసీఆర్‌కు వాతలు తప్పవన్నారు. రూ.1.50లక్షల కోట్లు దోచుకుని దానినుంచి బయటపడేందుకు రాత్రిపూట చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో 17కు 17స్థానాలను సెక్యూలర్ కూటమి గెలుస్తుందన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉద్యమాల ఖిల్లాలో ఇండియా కూటమికి ఎదురేలేదని, అపూర్వ విజయం సొంతం చేసుకుంటుందన్నారు. దేశ ప్రయోజనాల రీత్యా బీజేపీని ఓడించాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీకి ఎలాంటి పాత్ర లేదని, ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఆ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ తాను పక్కా లోకల్ అని తమ నాన్నది చేగొమ్మ గ్రామం అన్నారు. బీజేపీ పాలనలో పెట్రోల్, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని గుర్తు చేశారు. తనకు ఓటువేసి గెలిపించాలని, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు జావీద్, సీపీఐ రాష్ట్ర నాయకుడు బాగం హేమంతరావు, ఉమ్మడిజిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, షాబీర్‌పాషా, మహ్మద్ మౌలాన, దండి సురేష్, జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఏపూరి లతాదేవి, గోవిందరావు, కర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల దాహం తీరేదెలా..?

**» ఖాళీగా దర్శనమిస్తున్న నీటితొట్లు » నీటి కోసం అల్లాడుతున్న మూగజీవాలు**

ఆళ్లపల్లి, ఏప్రిల్ 25: ఒక పక్క ఎండలు మండిపోతున్నాయి, మరో పక్క అడవుల్లోని వాగులు, ఒర్రెలు నీరు లేక ఇంకిపోయాయి, దానికి తోడు అడవుల్లో ఎరగళ్లు(మంటలు) పడటంతో అడవుల్లో వన్యప్రాణులకు నీడలేక, వేడికి దాహం కోసం తండ్లాడుతున్నాయి. గతంలో వన్యప్రాణుల దాహం తీర్చేందుకు అటవీశాఖ అధికారులు అడవుల్లో అక్కడ అక్కడ సాసర్‌పిట్లలో (నీటి తొట్లు) నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం, సోలార్‌మోటర్ నుంచి కుంటలోకి నీటిని నింపడం, మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి గతేడాది మర్కోడు-రేగళ్ల మధ్య మిషన్ భగీరథ నీటిని విడుదల చేసి వేసవిలో జంతువులకు దాహం తీర్చారు. ఆయా ప్రాంతాల్లో వేటగాళ్ల నుంచి జంతువులను రక్షించుందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి వన్య ప్రాణులను కాపాడారు. కానీ ఈ ఏడాది జంతువులకు నీటి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రత్యేకంగా నీటి కోసం అటవీశాఖ అధికారులకు నిధులు రాకపోవడం, గతేడాది నీటి రవాణాకు(ట్రాక్టర్, ట్యాంకర్‌కు) పెట్టిన పెట్టుబడి డబ్బులు రాకపోవడంతో ఈ సారి కింది స్థాయి అటవీశాఖ అధికారు లు ముందుకు రావడం లేదని సమాచారం. ఎవరైనా ఉన్నతస్థాయి అటవీశాఖ అధికారులు వస్తున్నారన్న ముందస్తు సమాచారంతో నీటితొట్లలో నీరు నింపడం, తరువాత పట్టించుకోవడం లేదని సమాచారం. దాంతో జంతువులు నీటి కోసం కిలోమీటర్లు ప్రయాణం చేసి, గ్రామ పొలిమేర చెరువుల్లోకి వెళ్లడంతో వేటగాళ్లకు మంచి అవకాశంగా మారింది. వన్యప్రాణి సంరక్షణ కోసం అధికారులు ప్రత్యేక చొరవ చూపి, ప్రతి రోజు అడవుల్లోని నీటి తొట్లలో నీరు పోయడం, మర్కో డు-రేగళ్ల మధ్య మిషన్ భగీరథ ఎయిర్‌వాల్ నుంచి నీటిని విడుదల చేస్తే వేసవిలో వన్యప్రాణులకు దాహం తీరుతుందని కొందరు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కిన్నెరసాని వైల్డ్‌లైఫ్ డివిజన్, ఇల్లందు డివిజన్ అధికారులను వివరణ కోరగా.. జంతువుల దాహం తీర్చేందుకు ప్రత్యేకంగా నిధులు అంటు ఏమిలేవు, నీటి తొట్లలో నీళ్లు పోస్తున్నాం. జంతువుల తాగు నీటి కోసం గ్రామ పంచాయతీ, ప్రైవేట్ ట్యాంకర్ల సహాయంతో నీళ్లు పోయమని మా సిబ్బందికి తెలిపాం.



నీరులేక ఎండిపోయిన నీటితొట్టి

## బీఆర్‌ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం

**• రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి**

చుంచుపల్లి, మే 2: లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్క సీటు కూడా గెలవలేవని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ రెండు పార్టీలు చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్‌కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పొంగులేటి సమక్షంలో సుమారు నాలుగువేల మంది కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని గుర్తు చేశారు. అందుకు ఇటీవల ఖమ్మం రోడ్‌షోలో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడిన మాటలు ప్రత్యక్షసాక్షిగా నిలుస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా గెలిపిస్తే కేంద్రంలో మంత్రి పదవి వస్తుందని కేసీఆర్ మాట్లాడటం, ఆ రెండు పార్టీల చీకటి ఒప్పందానికి నిదర్శనమన్నారు.

బీజేపీకి, బీఆర్ఎస్‌లకు ఓటు వేస్తే మతతత్వ శక్తులకు ఓటు వేసినట్లేనన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఖమ్మం లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుని దేశంలో, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. కొడుకు తప్పు చేస్తే తల్లి క్షమించినట్లుగా తనకు గోపాల్‌రావుకు ఉన్న బంధం అలాంటిదన్నారు. గోపాల్‌రావు ఆధ్వర్యంలో వేలమంది కాంగ్రెస్‌లో చేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం గోపాల్‌రావు మాట్లాడుతూ తాను గత తొమ్మిదేళ్లుగా పొంగులేటి శ్రీనన్నను అంటి పెట్టుకొని ఉన్నానన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల శ్రీనన్నకు దూరంగా ఉన్నందున ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, భద్రాద్రి డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, తుళ్లూరి బ్రహ్మయ్య, తూము చౌదరి, ఆళ్ల మురళీ, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ(చిన్ని), విజయబాయి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటా దేవిప్రసన్న, జేబీఎస్ చౌదరి, డాక్టర్ శంకర్‌నాయక్, గడిపెల్లి కవిత, బిందు చౌహాన్, వీరబాబు, అస్లాం, అనిల్, ఆమని, కేస్లీ, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

## గడగడలాడిస్తున్న వడగాడ్పులు

**» ఇరు జిల్లాల్లో 45డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు**
**» అడుగు బయటపెట్టలేక సతమతమవుతున్న జనం**
**» 'రోహిణి'కి ముందే ఠారెస్తున్న ఎండలు**



నిర్మానుష్యంగా ఉన్న కొత్తగూడెం బస్టాండ్ సెంటరు

ఖమ్మం కార్పొరేషన్/కొత్తగూడెం, మే 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎండలు, వేడిగాలులతో ప్రజలు సతమతమవుతున్నారు. గత కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలపైనే నమోదవుతున్నాయి. ఉదయం 10గంటల తరువాత ప్రజలు బయటకురాలేని పరిస్థితి నెలకొంది. ఎండతీవ్రతకు ఇళ్లల్లో ఉన్న కూలర్లు, ఏసీలు కూడా చల్లదనాన్ని ఇవ్వలేకపోతున్నాయి. గురువారం ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలం పమ్మిలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం సీతారాంపట్నంలో 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గరిష్టస్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, చిన్నారులు ఎండ వేడిమిని తట్టుకోలేకపోతున్నారు. రాత్రి 8గంటలు దాటినా వాతావరణంలో వేడి తగ్గటం లేదు. రోహిణి కార్తెకంటే ముందే ఎండలు మండిపోతుండడంతో ప్రజలు అల్లాడుతున్నారు.

వేడిగాలుల తీవ్రతతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ వడదెబ్బ బాధితుల సంఖ్య పెరుగుతోంది. చెరువుల్లో సైతం నీరులేక భూగర్భజలాలు అడుగంటిపోవడంతో అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లో బోర్లు, బావులు ఎండిపోయి నీటి ఎద్దడి ఏర్పడింది. దూర ప్రయాణాలు చేసేవారు రాత్రి వేళల్లోనే ప్రయాణిస్తున్నారు. మధ్యాహ్నం వేళ పట్టణాల్లో జనసంచారం లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. భద్రాద్రి జిల్లాలోని సింగరేణి ఓసీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగిపోతున్నాయి. ఆయా ప్రాంతాల్లో కార్మికులు విధులకు వెళ్లేందు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం విధులకు హాజరయ్యే అనేక మంది కార్మికులు అనారోగ్యానికి గురై నీరసపడిపోతున్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తోంది.

## ఏప్రిల్‌లో డయల్ 100కు 4,483 కాల్స్

ఖమ్మంక్రైం, మే2: ప్రజల రక్షణే ధ్యేయంగా ఏర్పాటైన డయల్ 100కు ఏప్రిల్ నెలలో 4483 కాల్స్ వచ్చాయని, వాటిపై విచారణ జరిపి 91 కేసులు నమోదు చేశామని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో హత్యాయత్నం1, మహిళలపై వేధింపులు 6, దొంగతనాలు6, సాధారణ ఘాతాలు30, యాక్సిడెంట్లు 19, అనుమానాస్పద మరణాలు 4, ఇతర కేసులు 25 ఉన్నాయని సీపీ తెలిపారు.

## లారీ బోల్తా: క్లీనర్ దుర్మరణం

తల్లాడ, మే 2: ప్రమాదవశాత్తూ లారీ బోల్తా పడగా.. క్లీన ర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన తల్లాడలోని జీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి ఎర్రుపాలెం నుంచి భద్రాచలం వైపు సుబాబుల్ లోడ్‌తో వెళ్తున్న లారీ మండల కేంద్రమైన తల్లాడలోని జీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో జాతీయ రహదారిపై మృతి చెంది ఉన్న గేదె కళేబరాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన లారీ క్లీనర్ బత్తుల రామ య్య(50) తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని 108 సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు వీరబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తల్లాడ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ఖమ్మంక్రైం, మే 2: నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లిన సంఘటన బుధవారం రాత్రి ఖమ్మంలో జరిగింది. చైతన్యనగర్ రోడ్ నెంబరు-3లో నివాసం ఉంటున్న జ్యోతి అనే మహిళ రోడ్డు నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుంది. ఈక్రమంలో వెనక నుంచి ద్విచక్రవాహనంపై ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మహిళ మెడలోని నల్లపూసల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. దీంతో బాధితురాలు కేకలు వేసినా స్థానికులు అక్కడికి వచ్చేలోపే సదరు వ్యక్తి పరారయ్యాడు. దీంతో ఈ విషయమై బాధితురాలు టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, మే 2: మండల పరిధి సుజ్ఞానపురానికి చెందిన చల్లా కళ్యాణ్ నాటుసారా సరఫరా చేస్తూ గురువారం పోలీసులకు పట్టుబడ్డాడు. ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో సుజ్ఞానపురం గ్రామశివార్లలో పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో రూ.9వేల విలువ గల 30లీటర్ల నాటుసారాతో పట్టుబడ్డాడు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అదే విధంగా నాటుసారా తయారీ, సరఫరా చరిత్ర గల గ్రామానికి చెందిన ఎనిమిది మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర చేసినట్లు సీఐ అశోక్ తెలిపారు.

## టేకు కలప స్వాధీనం

దుమ్ముగూడెం, మే 2: దుమ్ముగూడెం అటవీరేంజి పరిధి చర్ల మండలం పులిగుండాల గ్రామ శివారు జామాయిల్ తోటలో అక్రమంగా దాచి ఉంచిన పన్నెండు టేకు ముక్కలను రేంజి అధికారి కనకమ్మ దాడిచేసి గురువారం పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ1.30లక్షలు వరకు ఉండొచ్చని అంచనా వేశారు. పట్టుబడిన దిమ్మెలను భద్రాచలం కలప డిపోకు తరలించారు. దాడుల్లో ఎఫ్ఎస్‌వో నందా, సిబ్బంది ఉన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

**ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలు**

బూర్గంపాడు, మే 2: ట్రాక్టర్‌ను ప్రైవేటు బస్సు ఢీకొట్టిన ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలైన ఈ ఘటన మండల పరిధిలోని సారపాకలో గురువారం చోటు చేసుకుంది. ఒడిస్సా రాష్ట్రం నుంచి ప్రైవేట్ ట్రావెల్ బస్సు హైదరాబాద్ వెళ్తుంది. ఈ క్రమంలో సారపాక కూడలీ వద్ద ట్రాక్టర్ మలుపు తిరుగుతున్న క్రమంలో బస్సు ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని భద్రాచలం తరలించారు. కాగా ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.

## పక్షం రోజులైనా లెక్కలేవీ!

**» కల్యాణ టికెట్ల ఆదాయ వివరాలు ఇంకెప్పుడు ? » ముగిసిన పర్యంకోత్సవం**

భద్రాచలం, మే 2: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ నవమి, శ్రీరామ మహాపట్టాభిషేకం దర్శన టికెట్ల ఆదాయ వివరాలు పక్షం రోజులైనా(15 రోజులు) లేకపోవడం పట్ల రామ భక్తుల నుంచి సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో 2024 శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి 23 వరకు నిర్వహించారు. 17న సీతారామ కల్యాణ మహోత్సవం, 18న సీతారామ మహా పట్టాభిషేకం నిర్వహించారు. అయితే కల్యాణంను పురస్కరించుకొని మొత్తం 15,860 టికెట్లు విక్రయించాలని దేవస్థానం అధికారులు నిర్ణయించగా, అందులో తొలుత 11,190 ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో 4,670 టికెట్లు విక్రయించేందుకు అందుబాటులో ఉంచారు. కాగా ఇందులో ఏప్రిల్ 14 వరకు ఆన్‌లైన్‌లో 2,363 టికెట్లు, ఆఫ్‌లైన్‌లో 936 టికెట్లు మొత్తం 3,299 టికెట్లు అమ్ముడయ్యాయి. అనంతరం ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో ఎన్ని టికెట్లు అమ్ముడయ్యాయన్నది తెలియాల్సి ఉంది. ప్రతిసారి కల్యాణం ముగిసిన వారం రోజుల్లో వివరాలను దేవస్థానం అధికారులు అందజేసేవారు. కాని ఈసారి ఇందుకు సంబంధించిన వివరాలు పర్యంకోత్సవం (16 రోజులు) ముగిసినా అధికారికంగా వెల్లడించకపోవడం పట్ల భక్తుల నుంచి ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి.

### ఆ టికెట్ల వివరాల కోసమే జాప్యమా?

జిల్లాలో కీలకంగా వ్యవహరించే ఓ అధికారి నుంచి టికెట్ల విక్రయాలకు సంబంధించిన వివరాలు ఇంకా అందకపోవడంతో కల్యాణ టికెట్ల ఆదాయ వివరాల వెల్లడిలో జాప్యం చోటు చేసుకుంటున్నట్లు వినికిడి. ఈసారి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సీఎం రాకపోవడంతో జిల్లా అధికార యంత్రాంగం వీవీఐపీ ఒక టికెట్ రూ.10 వేలు, వీఐపీ ఒకటి రూ.5 వేలు చొప్పున విక్రయించేందుకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి వీవీఐపీ 100 టికెట్లు, వీఐపీ 250 టికెట్లు ముద్రించినట్లు సమాచారం. కాగా దేవస్థానం అధికారుల నుంచి రూ.7,500 విలువ గల ఉభయదాతల టికెట్లు 300 కూడా జిల్లా అధికారులే తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. కాగా శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, సీనియర్ ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇతర ప్రముఖులు రావడం జరిగింది. అయితే ఇందుకు సంబంధించి ఎన్ని టికెట్లు విక్రయించారు?, ఎన్ని మిగిలాయి?, ఇతరత్రా వివరాలు ఇంకా దేవస్థానం అధికారులకు అందలేదని వినికిడి. దీంతో నవమి, మహా పట్టాభిషేకం, దర్శన టికెట్ల ఆదాయ వివరాలు పూర్తిస్థాయిలో వెల్లడించేందుకు సాధ్యం కావడం లేదని సమాచారం. ఈ విషయంపై దేవస్థానం, జిల్లా అధికార వర్గాలు ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోవడంతో ఇంకెప్పుడు నవమి, పట్టాభిషేకం టికెట్ల ఆదాయ వివరాలు వెల్లడిస్తారని రామ భక్తులు ప్రశ్నిస్తున్నారు.



## ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు ఆదాయం పొందాలి

**● గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శేషుకుమార్**

పాల్వంచ రూరల్, మే 2: ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు ఆదాయం పొందాలని గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శేషుకుమార్ సూచించారు. మండలంలోని జగన్నాథపురం, కేశవపురం ఉపాధి హామీ నర్సరీలను ఆయన పరిశీలించారు. జగన్నాథపురం గ్రామ పంచాయతీలో జరుగుతున్న చెరువు పూడికతీత పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు.. నర్సరీలలో 100 శాతం సర్వైవల్ వచ్చే విధంగా చూడాలని, గ్రామానికి అవసరమైన మొక్కలు గుర్తించి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు, డీఆర్డీవో విద్యాలత, అదనపు డీఆర్డీవో రవి, ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీవో నారాయణ, ఏపీవో రంగా, ఈసీ పుల్లయ్య తదితరులు ఉన్నారు.




కూలీలతో మాట్లాడుతున్న సీఆర్‌డీ జాయింట్ కమిషనర్ శేషుకుమార్

## మద్యానికి బానిసై వేధిస్తున్న భర్తను చంపిన భార్య

**●భద్రాద్రి జిల్లా వజ్జావారిగుంపులో ఘటన**

ఇల్లెందురూరల్, మే 2: భద్రాద్రి జిల్లా ఇల్లెందు మండలం వజ్జావారిగుంపులో మద్యం మత్తులో వేధిస్తున్న భర్తను ఓ మహిళ బుధవారం అర్ధరాత్రి హత్య చేసింది. ఇల్లెందు సీఐ టీ.కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం లెనిన్‌నగర్ కాలనీకి చెందిన చిప్ప శ్రీను(48), అదే కాలనీకి చెందిన సునితలు పదేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో వీరు రెండేళ్ల క్రితం ఇల్లెందు మండలం వజ్జావారిగుంపు గ్రామానికి వలస వచ్చి గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకున్నారు. శ్రీను ఇల్లెందులో సుతారి పనులు చేస్తుండగా, సునిత గ్రామంలో కూలీ పనులు చేస్తోంది. అయితే శ్రీను మద్యానికి బానిసగా మారి ప్రతిరోజు తాగి వచ్చి సునితను చిత్రహింసలు పెడుతుండేవాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి తప్పతాగి వచ్చి చిత్రహింసలు పెడుతుంటే సునిత ప్రతిఘటించి శ్రీనును కర్రతో కొట్టి తాడుతో మెడకు బిగించి హత్య చేసిందని సీఐ తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు సీఐ తెలిపారు. అనంతరం మృతదేహానికి స్థానిక పంచాయతీ సిబ్బంది సహకారంతో అంత్యక్రియాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నిందితురాలు సునితను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వివరించారు.

## వడదెబ్బతో యువకుడి మృతి



వెంకటేష్

దుమ్ముగూడెం మే2: మండలంలోని చింతగుప్పకు చెందిన తోడెం వెంకటేష్ (28) గురువారం వడదెబ్బతో మృతి చెందాడు. బుధవారం రోజంతా చేపలు, పిట్టల వేటకు వెళ్లి ఇంటికి వచ్చిన వెంకటేష్ రాత్రి అస్వస్థతకు గురయ్యాడు. గురువారం ఉదయం ఇంటి వద్ద ఆకస్మికంగా ఉన్నట్టుండి కింద పడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి వైద్యుడిని తీసుకొని రాగా అప్పటికే మృతి చెందాడు. ఆతడికి భార్య, పిల్లలున్నారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్..

పాల్వంచ: గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటనపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన లారీ డ్రైవర్ మహావీర్ ప్రసాద్(58) ఏప్రిల్ 30న భద్రాచలం నుంచి లోడుతో పాల్వంచ వైపు వస్తున్నాడు. పాల్వంచ మండల కేశవాపురం ప్రాంతానికి చేరుకోగానే అతనికి గుండెపోటు రావడంతో జాతీయరహదారి పక్కనే ఉన్న బెంచీలను ఢీ కొట్టి లారీని నిలిపాడు. అర్ధరాత్రి కావడంతో ఈ ఘటనను ఎవ్వరూ గమనించలేదు. కానీ ప్రసాద్ అన్న అర్జున్ రాజస్థాన్ నుంచి అదే సమయంలో తన తమ్ముడి కోసం ఫోన్‌లో ప్రయత్నించాడు. కానీ ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రసాద్ లారీలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించి అర్జున్‌కు సమాచారం అందించారు. అర్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## శతాధిక వృద్ధుడు...



రామరాజు (ఫైల్‌ఫొటో)

జూలూరుపాడు: మండలంలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన ముళ్లపాటి రామరాజు (103) అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. పలు రాజకీయ పార్టీల నాయకులు గురువారం రామరాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రామరాజు గతంలో గ్రామీణ సర్వేయర్‌గా పని చేశారు. గొలుసుతో భూముల కొలతలు వేసేవారు. 50 ఏళ్లపాటు ప్రజలకు సేవలు అందించారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వెంకటయ్య మృతి

చింతకాని, మే 2: చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు సీనియర్ టీడీపీ నాయకులు అంబటి వెంకటయ్య (93) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. మృతదేహాన్ని టీడీపీ పార్టీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోదరావు, చింతకాని, బోనకల్ మండల అధ్యక్షులు సున్నా తాజుద్దీన్, రావుట్ల సత్యనారాయణ, ఏటుకూరి రవి, తేలుకుంట్ల శ్రీనివాస్, మల్లెల వెంకటేశ్వర్లు, నన్నక గోపాలరావు సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుమారుడు అంబటి శాంతయ్య ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా మెదక్ జిల్లాలో పనిచేస్తున్నారు.

## సీపీఐ నాయకుడు భాస్కరరావు ..

దమ్మపేట, మే2: సీపీఐ కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు యార్లగడ్డ భాస్కరరావు(64) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, అమర్లపూడి రాము, కేవీ సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాదు, వలీ పాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు

సీపీఐ నాయకుడు యార్లగడ్డ మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు సంతాపం తెలిపారు.



భాస్కరరావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు

## ముమ్మరంగా మద్యం తనిఖీలు చేపట్టాలి

**» ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి**

ఖమ్మం సంక్షేమవిభాగం, మే 2: ప్రతి రోజు మద్యం తరలింపుపై ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి సూచించారు. గురువారం ఖమ్మం రెండో పట్టణ ఎక్సైజ్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో మద్యం నియంత్రణ కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో ఎక్సైజ్‌శాఖ కీలకంగా పనిచేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట స్టేషన్ ఆఫీసర్ చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి

## క్రికెట్ శిబిరంలో రంజీ ఆటగాడి మెలకువలు

ఖమ్మం స్పోర్ట్స్, మే 2: సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరంలో గురువారం క్రికెట్ నెట్స్‌లో జూనియర్ క్రికెటర్లకు హైదరాబాద్ రంజీ క్రీడాకారుడు నాగేంద్రకుమార్ ఆటలోని మెలకువలు, ఆటలో సక్సెస్ ఎలా కావాలి అనే అంశాలపై పలు సూచనలు చేశాడు. హైదరాబాద్ రంజీ జట్టుకు ప్రాతినిధ్యంతో పాటు, లండన్‌లోని ఎసెక్స్ కౌంటీలో తర్ఫీదు పొందుతున్న ఆయన వ్యక్తిగత పని మీద ఖమ్మం వచ్చాడు. ఈ సందర్భంగా కొంత సేపు క్రికెట్ నెట్స్‌లో సాధన చేసి అక్కడే ఉన్న జూనియర్ క్రీడాకారులకు జీవితంలో ఆట, చదువు బ్యాలెన్సింగ్‌లపై ప్రాముఖ్యతను వివరించారు. తాను మా అమ్మ చెప్పిన మాట తూచా తప్పకుండా పాటిస్తానని, ఐఐటి చదివి ఏడాదికి రూ. కోటికి పైగా ప్యాకేజీ జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలి ఆటనే నమ్ముకున్నానని విద్యార్థులకు వివరించారు. సాధనలో కష్టపడటంతో పాటు ఆటపై ఆసక్తితో ప్రశాంతమైన మనసుతో ఆట ఆడితే సక్సెస్ మీ వెంటే ఉంటుందని జూనియర్లకు వివరించారు. కార్యక్రమంలో కోచ్ శివ, క్రికెట్ నెట్స్ ఇన్‌చార్జి మతిన్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న రంజీ ఆటగాడు నాగేంద్రకుమార్

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పితృ వియోగం

టేకులపల్లి, మే 2: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పితృవియోగం జరిగింది. ఎమ్మెల్యే తండ్రి కోరం పుల్లయ్య(90) అనారోగ్యంతో ఆయన స్వగ్రామం మండలంలోని కోయగూడెం గ్రామంలో గురువారం మృతి చెందాడు. మృతుడు కోరం పుల్లయ్యకు అరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా వీరిలో ఎమ్మెల్యే కనకయ్య రెండో కుమారుడు. మృతదేహాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు పలువురు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.



కోరం పుల్లయ్య (ఫైల్)

## సంపుతారా?



వైరా, మే2: మండలంలోని దాచాపురం వద్ద ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి బీటీ అంచుకే ప్రమాదకరంగా మంచినీటి ఛాంబర్ ఉంది. వైరా-నెమలి రూట్లో దాచాపురం గ్రామపంచాయతీ వారు కొన్నేళ్ల కిందట గ్రామంలోని మంచినీటి అవసరాల కోసం ఆర్అండ్‌బీ రోడ్డు అంచునే ఓ బోర్ వేసి ఒక ఛాంబర్ నిర్మించారు. ఆఛాంబర్‌పైన సిమెంట్ మూతను అమర్చారు. అయితే కొన్నిరోజుల కిందట ఈ ఛాంబర్‌పైనున్న సిమెంట్ మూతను తొలగించడంతో అత్యంత ప్రమాదకరంగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసే వైరా-నెమలి రూట్లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి.

# మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు





తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్‌లో చేరిన కూసుమంచి ఎంపీపీ, వైస్ఎంపీపీ

ఖమ్మం సంక్షేమవిభాగం, మే 2: ఖమ్మంనగరంలోని 4, 47, 53, 54 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. గురువారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ కౌన్సిలర్ కిలారు బాబ్జీ, మేదరమట్ల స్వరూపరాణి, బుడిగా అనసూయ, ఎలినేని రమణ, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, కంచర్ల దయాకర్, బద్రుల్లా, యాకూబ్‌బాబా ఉన్నారు. ఈ కార్యక్రమాల్లో వీవీపాలేం సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు, మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు చావా నారాయణరావు, మిక్కిలినేనినరేంద్ర, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

**పాలేరులో ఎంపీపీ సహా పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరిక**

కూసుమంచి/ నేలకొండపల్లి: పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందినపలువురు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కూసుమంచి మండలంలో ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచెర్ల పద్మ, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు బాణోతు రామ్‌కుమార్, గైగొళ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు మంగ్యా నాయక్, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చాట్ల పరుశురామ్, గైగొళ్లపలి, లింగారాంతండ, సంధ్యతండ, గంగబండతండ తాజా మాజీ సర్పంచులు శ్యామ్ సుందర్‌రెడ్డి, బాణోతు నాగేశ్వరరావుఉపేందర్, బాణోతు కిషన్, నాయకులు కంచర్ల వీరారెడ్డి, కందిబండ శ్రీధర్, జహంగీర్ షరీఫ్, చిలకబత్తిన నాగరాజు, బాదావత్ బిబీకల రవి, బాదావత్ వినోద్ చేరిన వారిలో ఉన్నారు.

నేలకొండపల్లి:మండలానికి చెందిన నేలకొండపల్లి తాజా మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే తిరిగి నేడు గురువారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రాజేశ్వరపురం తాజా మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. త్వరలోనే కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

# 8,9తేదీల్లో 8మండలాల స్థాయి జూనియర్ కబాడ్డీ పోటీలు

మధిర, మే2: తెలంగాణ, ఏపీలోని 8మండలాల స్థాయిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారంలో ఈనెల 8,9 తేదీల్లో జూనియర్ కబాడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, వైరా, ఏపీలోని తిరువూరు. గంపలగూడెం, మైలవరం మండలాల జూనియర్ క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.8,000, తృతీయ బహుమతి రూ.6,000, చతుర్థ బహుమతి రూ.4,000, ప్రోత్సాహక బహుమతులు ఆస్తామన్నారు. ఇతర వివరాల కోసం 7893076553, 7013937219లో సంప్రదించాలన్నారు.

# లక్ష్య సాధనలో ముందుకు సాగాలి







జయశ్రీ, జూపల్లి సుప్రజలను సన్మానిస్తున్న కలెక్టర్ గౌతమ్, విద్యార్థినులను అభినందిస్తున్న డీఈవో

**» కలెక్టర్ గౌతమ్**

ఖమ్మంఖానాపురంహవేలి,మే2: లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదోతరగతిలో 2024 వార్షిక పరీక్షల్లో పది జీపీఏ సాధించిన 16 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కలెక్టర్ వీపీ గౌతమ్, డీఈవో సోమశేఖరశర్మ అభినందించి జ్ఞాపికలు అందించారు.విద్యార్థులను,తల్లితండ్రులను కలెక్టర్ సన్మానించారు.

మధిరరూరల్: పదోతరగతిలో 10జీపీఏ మార్కులు సాధించిన మధిర మండలం మర్లపాడు ఉన్నత పాఠశాలకు చెందిన వడ్డెర జయశ్రీని గురువారం కలెక్టర్ వీపీ.గౌతమ్ అభినందించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జయశ్రీని కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివి 10జీపీఏ మార్కులు సాధించిన జయశ్రీని అభినందించారు. కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, డీసీఈబీ సెక్రటరీ నారాయణ, ప్రధానోపాధ్యాయుడు పి.భీమరాజు పాల్గొన్నారు.

కారేపల్లి: మండల టాపరుగా నిలిచిన తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థిని జూపల్లి సుప్రజను గురువారం కలెక్టర్ గౌతమ్ తన చాంబరులో మోమెంటో అందచేసి సన్మానించారు. సుప్రజ మోడల్ పాఠశాల నుంచి 10 జీపీఏ సాధించింది. ఈకార్యక్రమంలో డీఈవో సోమశేఖర్ శర్మ, ప్రిన్సిపాల్ ఎండి అక్తర్, జానికి రాములు, సుప్రజ తల్లిదండ్రులు లాలయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

వైరా:వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల(జనరల్) పాఠశాలలో పదోతరగతిలో 10జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థినులను గురువారం కలెక్టర్ వీపీ.గౌతమ్, డీఈవో సోమశేఖరశర్మ అభినందించారు. పాఠశాలలోని నాగశ్రీ, ఆశ్రీత,శాంతి 10జీపీఏ మార్కులు సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు ప్రిన్సిపాల్ బి.రమతో కలిసి కలెక్టర్, డీఈవో కార్యాలయాలకు వెళ్లారు.

**విద్యార్థులకు మెమెంటోల బహూకరణ**

ఖమ్మంరూరల్: మండల పరిధిలోని పెద్దతండా పంచాయతీ సాయిగణేష్ నగర్ కాలనీలో పదోతరగతి, ఇంటర్ మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

# లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం





మరమ్మతులకు ముందు పంచాయతీ ఆఫీసు , మరమ్మతుల తర్వాత ముస్తాబైన పంచాయతీ ఆఫీసు

వైరా, మే2: వైరా మునిసిపాలిటీలో శిథిలావస్థకు చేరుకున్న పాత పంచాయతీ కార్యాలయ భవనానికి రూ.ఆరులక్షలు వెచ్చించి మరమ్మతులు చేసినా ఆశించిన లక్ష్యం నెరవేరలేదు. చివరికి ముస్తాబైన ఈ భవనాన్ని గోదాముగా మునిసిపాలిటీ అధికారులు మార్చారు. 2006కు ముందు సోమవరం(వైరా) మేజర్ పంచాయతీ కార్యాలయం ఈ భవనంలోనే నడిచింది. ఆసమయంలో ప్రస్తుత మునిసిపాలిటీ ఆఫీసు ఉన్న భవనాన్ని నిర్మించడంతో అది కాస్తా మూతపడింది. 2018లో మునిసిపాలిటీ ఏర్పడిన తర్వాత ఈభవన వినియోగాన్ని పూర్తిగా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది. గత ప్రభుత్వ హయాంలో కంటివెలుగు ప్రోగ్రాం నిర్వహించిన సమయంలో ఆప్రోగ్రాం కింద కేటాయించిన రూ.ఆరులక్షల నిధులను ఈ భవన మరమ్మతుల కోసం దారి మళ్లించారు. ఈ భవనాన్ని ముస్తాబు చేసి తీర్చిదిద్దారు. అయితే శ్లాబ్ వర్షపు నీటికి కారుతున్నప్పటికీ దానికి మరమ్మతులు చేయలేదు. పట్టణ దవాఖానా ఏర్పాటు చేస్తామని ఈ భవనాన్ని పునఃప్రారంభించిన అప్పటి ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ప్రకటించారు. పట్టణ దవాఖానా కానీ పక్షంలో మెప్మా కార్యాలయంగా వినియోగిస్తామని మునిసిపల్ అధికారులు తెలిపారు. ఈ రెండింటి అవసరాలకు ప్రస్తుతం ఈ భవనాన్ని వినియోగించటం లేదు. దాంతో మునిసిపాలిటీకి చెందిన బ్లీచింగ్ బస్తాలు, కరెంట్ సామగ్రి ఇతర వస్తువులను పడవేసి గోదాముగా మార్చారు. ఆశించిన లక్ష్యానికి విరుద్ధంగా ఈ భవనం ఇతర పనులకు వాడుతుండటంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజావసరాలకు ఈ భవనాన్ని ఉపయోగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలి

**కాంగ్రెస్ నాయకుడు ఆదినారాయణ**

రఘునాథపాలెం, మే2: పార్టీ తీసుకొనే నిర్ణయాలకు కాంగ్రెస్ కార్యకర్తలు కట్టుబడి ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు, వీవీ పాలేం మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతరావు పేర్కొన్నారు. గురువారం వీవీపాలేంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశంలో నాయకుల అభిప్రాయాలను తీసుకున్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం ప్రచార కార్యాచరణ చేశారు. నాయకులు బాణోత్ కిషోర్, కిలారు వెంకటరమణ, కుతుంబాక వెంకటేశ్వర్లు, రమేశ్, వీరునాయక్, కృష్ణ, రామలింగం, వడ్డెబోయిన శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఆదాం, నల్లగట్ల శ్రీను, కుతుంబాక సీతారం, రాము పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

ఖమ్మం రూరల్, మే 2: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఆగస్టు 15లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్, రాంమూర్తి, గోపాల్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నామా గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలి

మధిరటౌన్,మే2: బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కోరారు. గురువారం మధిర లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ నెల నాలుగున నామ రోడ్‌షో మధిర పట్టణంలో జరుగుతుందని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్లు చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, రావూరి శ్రీను, కనుమూరి వెంకటేశ్వర్లు, బాస్కర్ రెడ్డి, అరిగె శ్రీను, బిక్కి కృష్ణప్రసాద్, కూన నరేందర్ రెడ్డి, అబ్బూరి రామన్, వై. వి. అప్పారావు జిల్లా నాయకులు మొండితోక జయాకర్, వాసిరెడ్డి నాగేశ్వరావు, ప్యారి, ఇందిర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి

మధిరటౌన్,మే2: రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలంటే నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర ఎన్నికల ఇన్‌చార్జ్ శ్రీనివాస రెడ్డి కోరారు. గురువారం మధిర లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రాకూడదని అన్నారు. ఈ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. ఖమ్మం పార్లమెంట్‌కు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణగుప్త, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, దుంపా వెంకటేశ్వర రెడ్డి, కౌన్సిలర్లు కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, మధార్, హరిబాబు, కర్నాటి రామారావు నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, నిడమానూరు వంశీ, పారుపల్లి విజయ్ పాల్గొన్నారు.

## వెంగళరావునగర్‌లో ఎమ్మెల్యే రాగమయి ప్రచారం



సత్తుపల్లి,మే2: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావునగర్‌తో పాటు పలు ప్రాంతాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుపై ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నరసింహారావు తదితరులు ఉన్నారు.

## నామాను కలిసిన నందమూరి అభిమానులు

ఖమ్మంకార్పొరేషన్,మే2: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును నందమూరి అభిమానులు గురువారం నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని నామా చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. నామాను కలిసిన వారిలో నందమూరి అభిమానులు నల్లమల రంజిత్,తాళ్లూరి శ్రీనివాస్, సతీష్, రంగారావు, శేఖర్ తదితరులున్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో రఘురాం రెడ్డి పూజలు



రఘురాంరెడ్డికి ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు

ఖమ్మంసాంస్కృతికం,మే2: ఖమ్మంలోని ప్రసిద్ధ కన్యకా పరమేశ్వరి దేవ్యాలయాన్ని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గురువారం దర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆయన ఆర్యవైశ్య సమ్మేళనంలో పాల్గొన్నారు. అనేక మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యాపార వర్గాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నగర అధ్యక్షుడు మహ్మద్ జావెద్, దేవాలయ కమిటీ ప్రతినిధులు మేళ్ల చెర్వు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ సర్టిఫికెట్ సాధించిన ఆర్జేసీ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ కృష్ణ

ఖమ్మంస్పోర్ట్స్, మే 2: ఎన్‌సీసీ 11 తెలంగాణా బెటాలియన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్‌సీసీ 'బి' సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్‌ను అందుకున్న ఆర్జేసీ కళాశాల విద్యార్థులను గురువారం కళాశాల చైర్మన్ గుండాల క్రిష్ణ అభినందించారు. కళాశాలకు చెందిన 12 మంది ప్రతిభ చూపి విజయం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ లింగయ్య, లక్ష్మీపతి, ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ గౌతమి ఉన్నారు.

## జాతీయ రహదారిపై గుంతలు



పెనుబల్లి, మే2: విజయవాడ- జగ్దల్‌పూర్ జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. పెనుబల్లి మండలంలో పలుచోట్ల బీటీ రోడ్డులో గుంతలు పడ్డాయి. రహదారి నిర్మాణ సమయంలో మట్టి, వెట్‌మిక్స్, బీటీ వేసి రోడ్డు నిర్మించినప్పటికీ రహదారిలో గుంతలేర్పడటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రహదారి అంతా మంచిగా ఉండటంతో ఒక్కసారిగా గుంతలు కన్పించటం ప్రమాదకరంగా మారాయి. గుంతలో వాహనాల టైర్లు గుద్దుకోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ తరహాలో కుప్పెనకుంట్లలో ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డులో గుంత పడి ప్రమాదకరంగా ఉంది. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

## తాగునీటి క్లోరినేషన్



మంచినీటిని పరీక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి

వైరా, మే2: మండలంలోని విప్పలమడకలో గురువారం తాగునీటిలో క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛమైన మంచినీటిని సరఫరాలో భాగంగా నీటి పరీక్షలు చేసి అవసరమైన మోతాదులో క్లోరినేషన్ చేశారు. పంచాయతీ సెక్రటరీ వేము రామకృష్ణ పర్యవేక్షణలో సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌పై అవగాహన

ఖమ్మంరూరల్,మే2: మండల పరిధిలోని పొన్నేకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్-2024 గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి విదేశాల్లో ఉన్నత విద్య అక్కడ విశ్వవిద్యాలయాల ఎంపిక అడ్మిషన్ పొందడం, ప్రవేశ పరీక్షలు రాయడం, వీసా, పాస్‌పోర్టు వంటి వాటిపై అవగాహన కల్పించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిగీతిక మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్య కోసం అడ్మిషన్ పొందాలనుకునే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. 17యూనివర్సిటీ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు ఈ సమ్మిట్‌కు హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, సీఈఓ శ్రీనివాస్, ఏవో వైశాలి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన బిల్లులు ఇవ్వాలని వినతి



డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న వర్కర్లు

సత్తుపల్లిరూరల్,మే2:గతవిద్యాసంవత్సరంలో రావాల్సిన గుడ్లు, రాగిజావ, అల్పాహారం బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డీఈవో సోమశేఖరశర్మకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం అందజేశారు. గురువారం ఆయన్ను జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో కలిసి సమస్యలను విన్నవించారు. గౌరవ వేతనం రూ.2వేలుగా ఇవ్వాలని, 8 నెలలుగా బకాయిలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో నిమ్మటూరి రామకృష్ణ, తెలగారపు రామారావు, మట్టా గుంజి, సుందరమ్మ, పుట్టా రాఘవమ్మ, బొమ్మల సుజాత, కారం నాగలక్ష్మీ, వెంకటమ్మ, కే.కోటమ్మ, సీత, సక్కుబాయి, వరలక్ష్మీ, పార్వతి, కృష్ణవేణి, కనకదుర్గ, లక్ష్మీ పాల్గొన్నారు.

# 12న మధిరలో శ్లోకాల పోటీలు

మధిర, మే 2: ఆదిశంకరాచార్య జయంతిని పురస్కరించుకొని ఈనెల 12న మధిరలో సుమిత్రాయూత్, బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో 1 నుంచి డిగ్రీ వరకు విద్యార్థులకు శంకరాచార్యుల స్తోత్రాలపై పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నిడానుపూడి సుబ్బరాజు, కప్పగంతుల పట్టాభిరామశర్మ తెలిపారు. ఈపోటీలు మధిరలోని శివాలయం సమీపంలోని గాయత్రీ భవన్‌లో ఆయా తరగతుల విద్యార్థులకు కేటగిరీల వారీగా పోటీలు నిర్వహిస్తామన్నారు. గణేష్ పంచరత్నం, శివపంచాక్షరి స్తోత్రం, కనకదుర్గా స్తోత్రం, నరసింహకరావలంబస్తోత్రం, భజగోవింద స్తోత్రం ఈ ఐదింటిపై పోటీలు ఉంటాయని, వీటిలో ఒకదానినుంచి ఐదు శ్లోకాలు పోటీకి ఎంచుకోవాలని సూచించారు. ఈనెల 10వతేదీలోపు తమ పేర్లు నమోదుచేయించుకోవాలని, విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు సెల్. 9440466522లో సంప్రదించాల్సిందిగా కోరారు.

## ఆదర్శ కమ్యూనిస్టు వెంకటరెడ్డి

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

కూసుమంచి, మే2: సంగబత్తుల వెంకటరెడ్డి నేటి తరానికి ఆదర్శనేత అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ అన్నారు. కూసుమంచి మండలం గైగొళ్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకుడు సంగబత్తుల వెంకటరెడ్డి ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నారాయణ.. గైగొళ్లపల్లి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. నారాయణ వెంట సీపీఐ జాతీయ సమితీ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా సభ్యులు మల్లేష్, మండలకార్యదర్శి నర్సింహ, జిల్లా లింగయ్య, సంగబత్తుల ఉపేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పాండురంగాచారి, తదితరులు పాల్గొన్నారు.



# మంటలకు పగిలి పోయిన పైపులైన్



వైరా,మే2: మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో పైపులైన్ మంటల్లో కాలిపోయింది. భూమిలో వేయాల్సిన పైపులైన్‌ను నేలపైనే వదిలేయడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. మిషన్ భగీరథ పైపులైన్‌ను పాలడుగు నుంచి వల్లాపురం వరకు నిర్మించారు. అయితే వల్లాపురానికి సమీపంలో పొలాల్లో భూమిపైనే భగీరథ పైపులైన్‌ను వదిలేశారు. మూడేళ్ల నుంచి ఈ పైపులైన్ భూమిపైనే ఉంది. ఈజీఎస్ పనుల్లో భాగంగా రోడ్డు, పొలాలకు మధ్యలో ఉన్న సైడ్‌కాల్వలోని చెత్తాచెదారానికి నిప్పు పెట్టగా నేలపై ఉన్న పైపులైన్ కాలిపోయింది. మంచినీరు వృథాగా పోతుంది. భూమిలోపల పైపులైన్‌ను నిర్మించాలని ఆ గ్రామస్థులు, మిషన్ భగీరథ కిందిస్థాయి సిబ్బంది అనేకసార్లు అధికారులకు విన్నవించినా పెడచెవిన పెట్టారు. ఫలితంగా మంటలకు పైపులైన్ కాలిపోయింది. దాంతో ఈ గ్రామానికి మంచినీటి సరఫరా నిలిచిపోయింది.

## నిలిచిన బస్సు సర్వీసు...

# ఇబ్బందుల్లో ఐదు గ్రామాల ప్రజలు



ఆటోల కోసం వేచి ఉన్న ప్రయాణీకులు

బోనకల్, మే2: ఖమ్మం నుంచి బోనకల్ వరకు వయా గోవిందాపురం మీదుగా నడిచే బస్సు సర్వీసు ఆరునెలలుగా నిలిచి పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐదు గ్రామాల ప్రజలు ఈ బస్సు సర్వీసు ద్వారా నిత్యం వందలాది మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు. గోవిందాపురం (ఎల్), లక్ష్మీపురం, గార్లపాడు, రామాపురం, రావినూతల గ్రామాల ప్రజలు ఖమ్మం, బోనకల్‌కు రాకపోకలు సాగించడానికి ఈ బస్సు సర్వీసుల వలన ఎంతగానో ఉపయోగం ఉండేది. ఈ బస్సు రద్దు చేయటంతో ఐదు గ్రామాల ప్రజలు ఖమ్మం చేరుకోవడానికి 5కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రొద్దుటూరు గ్రామానికి వెళ్లి ఆటోల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. రావడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. బస్సు సర్వీసులు నిలిచి పోవడం వలన మండుటెండల్లో మహిళలు, వృద్ధులు నరక యాతన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్సు సర్వీసును గోవిందాపురం(ఎల్) మీదుగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.